పాలకుర్తి
వాణి
మన పల్లె.. మన ముచ్చట్లు



తెలంగాణ నూతన గవర్నర్‌గా శివప్రతాప్ శుక్లా
ప్రస్తుత గవర్నర్ జిష్ణు దేవ్ వర్మను మహారాష్ట్ర గవర్నర్‌గా నియమిస్తూ కేంద్రం ఉత్తర్వులు

సంపుటి : 01 | సంచిక : 157 | వరంగల్ | శుక్రవారం, 06 మార్చి 2026 | పేజీలు : 02

# రేషన్ కార్డుదారులకు గుడ్ న్యూస్..

## 3 నెలల బియ్యం ఒకేసారి పంపిణీ..!!

**పాలకుర్తి వాణి, జనగామ ప్రతినిధి :**
రేషన్ కార్డు లబ్ధిదారుల విషయంలో కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. రాబోయే వేసవి కాలం దృష్ట్యా ఒకేసారి మూడు నెలల సరిపడా రేషన్ బియ్యం లబ్ధిదారులకు పంపిణీ చేయాలని నిర్ణయించింది. ఏప్రిల్, మే, జూన్ ఈ మూడు నెలలకు సంబంధించిన బియ్యం ఏప్రిల్ నెలలోనే పంపిణీ జరిగేలా చూడాలని రాష్ట్రాలకు కేంద్ర పౌర సరఫరాల శాఖ లేఖలు రాసింది. మార్చి మొదటి వారంలోనే ఎండలు మండిపోతున్నాయి. రాబోయే రోజుల్లో ఉష్ణోగ్రతలు భారీగా నమోదయ్యే అవకాశం ఉందని వాతావరణ శాఖ అంచనా వేస్తోంది. ఈ నేపథ్యంలో రాబోయే ఎండలను దృష్టిలో ఉంచుకుని కేంద్ర ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం తీసుకుంది.

**సన్న బియ్యం నిల్వల సామర్థ్యంపై ఆందోళన:**
దేశవ్యాప్తంగా తెలంగాణ రాష్ట్రంలోనే రేషన్ కార్డు లబ్ధిదారులకు సన్నబియ్యం పంపిణీ చేస్తున్నారు. ఒక్కో లబ్ధిదారుడికి నెలకు 6 కిలోల చొప్పున సన్నబియ్యం తెలంగాణ ప్రభుత్వం పంపిణీ చేస్తోంది. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక రాష్ట్రంలో ఫుడ్ సెక్యూరిటీ కార్డుల సంఖ్య పెరిగింది. దాదాపు కోటికి పైగా కార్డులు ఉన్నాయి. ఒకేసారి మూడు నెలలకు సరిపడ కోటా ఇవ్వాలని కేంద్రం సూచించడంతో ఆ మేరకు సరిపడా బియ్యం కోటా నిలువలు, సాధ్యాసాధ్యాలను తెలంగాణ ప్రభుత్వం పరిశీలిస్తోంది.



**సమస్యలు**
ఒకేసారి మూడు నెలల కోటా పంపిణీ చేయాలని కేంద్రం యోచిస్తుండగా గత అనుభవాల దృష్ట్యా అనేక సమస్యలు సైతం ఎదురయ్యే అవకాశాలు ఉన్నాయి. గతేడాది వర్షాకాలంలో ఒకే దఫా మూడు నెలల కోటాను పంపిణీ చేశారు. ఆ సమయంలో ఇటు లబ్ధిదారులు, రేషన్ డీలర్లు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. మూడు నెలల బియ్యం కోటా ఒకేసారి పంపిణీ చేయడం ద్వారా రవాణా ఛార్జీల ఖర్చు తగ్గనుండటంతోపాటు. డీలర్లు, హమాలీ కూలీ కలిసొచ్చే అవకాశముంది. కానీ ఆ బియ్యం నిల్వ చేసే సామర్థ్యం లేకపోవడంతో అది డీలర్లకు సమస్యగా మారింది. ఇక మూడు నెలలకు సంబంధించి మూడు ఒక్కో కార్డుదారుడు 3 సార్లు వేలి ముద్ర (థంబ్) వేయాల్సి ఉంది. దీనికి తోడు సర్వస్ సమస్యలతో ఒక్కో కార్డుకు దాదాపు 1520 నిమిషాల సమయం పట్టే అవకాశం ఉంది. ఈ సమస్యలను అధికారులు పరిష్కరించాల్సి ఉంది.

**నిలువ ఉన్న దొడ్డు బియ్యం**
ప్రభుత్వం రేషన్ కార్డు లబ్ధిదారులకు సన్నబియ్యం అందించిన లక్ష్యంతో పది నెల క్రితం ప్రతి కార్డుదారులకి ఆరు కిలోలు చొప్పున సన్నబియ్యం పంపిణీకి శ్రీకారం చుట్టారు. అయితే అప్పటికే రేషన్ షాపులో నిలువున్న దొడ్డు బియ్యం ఇప్పటివరకు ప్రభుత్వం తీసుకువెళ్లకపోవడంతో ఆ బియ్యం ఎలుకలు పందికొక్కులు మట్టిపాలయ్యాయి. ఇప్పటికీ రేషన్ షాపుల్లో పాడైన దొడ్డు రేషన్ బియ్యం ఉన్నప్పటికీ, తిరిగి ప్రభుత్వం మూడు నెలలకు ఒకసారి సన్న బియ్యం పంపించేయాలని కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వాలకు లేఖలు ద్వారా ఆదేశాలు జారీ చేసింది. సన్నబియ్యము మూడు నెలలకు ఒకసారి పంపిణీ చేయడంతో రేషన్ షాపులో ఇప్పటికైనా దొడ్డు బియ్యంతో డీలర్లు ఇబ్బందులు పడుతున్నారు. త్వరగా నిల్వ ఉన్న దొడ్డు బియ్యం ను తీసుకువెళ్లాలని రేషన్ డీలర్లు కోరుతున్నారు.



## ఉత్కంఠ పోరులో భారత్ విజయం

- **టి20 ప్రపంచ కప్ లో ఫైనల్లో భారత్**
- **ఆకట్టుకున్న బుమ్రా ప్రదర్శన, మరోసారి రాణించిన సంజు**

**హైదరాబాద్, పాలకుర్తి వాణి :** ఐసీసీ టీ20 ప్రపంచకప్ 2026 టోర్నీలో టీమిండియా ఫైనల్‌కు దూసుకెళ్లింది. ఉత్కంఠకే ఊపిరి అందని రీతిలో సాగిన సెమీఫైనల్ మ్యాచ్‌లో టీమిండియా అద్భుత బౌలింగ్ ప్రదర్శనతో చిరస్మరణీయమైన విజయాన్నందుకుంది. భారత్ 7 పరుగుల తేడాతో ఇంగ్లండ్‌ను ఓడించింది. 254 పరుగుల భారీ లక్ష్యాన్ని కాపాడుకునేందుకు టీమిండియా బౌలర్లు చెమటోడ్చాల్సి వచ్చింది.

WANTED
విలేకరులు కావలెను

పాలకుర్తి వాణి దినపత్రికలో పనిచేయుటకు జిల్లా స్టాఫర్లు, మండల విలేకరులు కావలెను. తెలుగు భాషపై పట్టు, ప్రజా సమస్యలు, సమకాలీన రాజకీయాలపై అవగాహన ఉండి.. రాయగల వారికి ఇదే మా ఆహ్వానం..

9866366702, 9963261745



# న్యాయం జరుగుతుందనే నమ్మకాన్ని బాధితుల్లో కలిగించాలి

■ **వరంగల్ సీపీ సన్ ప్రీత్ సింగ్**




**హనుమకొండ, పాలకుర్తి వాణి:** పోలీస్ స్టేషన్ కు వచ్చే బాధితులకు న్యాయం జరుగుతుందనే నమ్మకాన్ని కలిగించాలని వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ తెలిపారు. వరంగల్ పోలీస్ కమిషనర్ గురువారం ధర్మసాగర్ పోలీస్ స్టేషన్ సందర్శించారు. పోలీస్ కమిషనర్ కు ధర్మసాగర్ ఇన్స్ స్పెక్టర్ శ్రీధర్ రావు పుష్పాగుచ్చాలను అందజేసి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ ముందుగా పోలీస్ స్టేషన్ పరిశీలించారు. అనంతరం పోలీస్ స్టేషన్ పరిధిలోని గ్రామాలు, ఆయా గ్రామాల్లోకి ప్రజల జీవన శైలి, పోలీస్ స్టేషన్ పరిధిలో అధికంగా జరిగే నేరాలు, రౌడీ షీటర్లు, అనుమానితులు, పోలీస్ అధికారులు, సిబ్బంది పనితీరు, బీట్లు, పెట్రోలింగ్, రికార్డుల నిర్వహణ పై స్టేషన్ ఇన్స్ స్పెక్టర్ ను అడిగి తెలుసుకున్నారు. అనంతరం పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదు అయిన కేసులు, పెండింగ్ కేసులు, నిందితుల అరెస్ట్ కు సంబందించి రికార్డులను సీపీ పరిశీలించారు. అనంతరం సీపీ మాట్లాడుతూ.. ఫిర్యాదులపై స్టేషన్ అధికారులు, సిబ్బంది తక్షణమే స్పందించాలని, విధి నిర్వహణలో అలసత్వంతో వ్యవహరించకుండా విధులు నిర్వహించాలని, ముఖ్యంగా పారదర్శకంగా విధులు నిర్వహిస్తూ ప్రజల అభిమానాన్ని పొందాలని సీపీ తెలియజేసారు. పోలీస్ కమిషనర్ వెంట సెంట్రల్ జోన్ డీసీపీ దార కవిత, కాజీపేట ఏసీపీ ప్రశాంత్ రెడ్డి తో పాటు, ఎస్.ఐలు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.



## గూడూరులో అంగడి ప్రారంభం

**పాలకుర్తి వాణి, పాలకుర్తి :** పాలకుర్తి మండలం గూడూరులో వారాంతపు అంగడి గ్రామ సర్పంచ్ మాచర్ల స్వరూప పుల్లయ్య ప్రారంభించారు. మాట్లాడుతూ.. గూడూరు గ్రామానికి ఇది ఒక మైలురాయిగా నిలవాలని ఆకాంక్షించారు. భవిష్యత్తులో శాశ్వత షెడ్లు నిర్మించడానికి కృషి చేస్తామని పేర్కొన్నారు. ఇది ప్రతి గురువారం జరుగుతుందని పేర్కొన్నారు.

**చరిత్రలో మన గూడూరుకు విశిష్టమైన స్థానం**

ఒకప్పుడు విరియాల రాజవంశానికి రాజధానిగా వెలిసిన నగరం. ఆనాటి ఆనవాళ్లను పునికిపుచ్చుకొని ఒక రాజధానికి ఉండవలసిన లక్షణాలను మళ్లీ గ్రామానికి తీసుకురావాలనే సంకల్పంతో, గ్రామంలో చిరు వ్యాపారాలు అభివృద్ధి చెందాలనే దృఢ విశ్వాసంతో, గ్రామంలోని ప్రజలందరికీ నిత్యవసర సరుకులు ఇంటి ముందుకి తీసుకురావాలనే ఆలోచనతో , గ్రామంలోని మరియు పరిసర గ్రామాల రైతులు తమ పండించిన కూరగాయలను, పండ్లను, మిర్చిని ఎక్కడో సుదూర ప్రాంతాలకు వెళ్లి అమ్మడానికి పడే ఇబ్బందులను తగ్గించాలనే లక్ష్యంతో, గ్రామంలోనే అంగడి ప్రారంభిస్తున్నామని తెలియజేశారు. పాలకుర్తి మండల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రాపాక సత్యనారాయణ, మండల అధ్యక్షులు కుమార స్వామి, తిరుమలగిరి, షాపల్లి, గోపాలపురం, ఈరవెన్ను, నర్సింగాపురం తండా, కిష్టాపురం తండా గ్రామాల సర్పంచులు, పాలకుర్తి మాజీ సర్పంచ్ యాకాంతరావు, గూడూరు గ్రామ ఉప సర్పంచ్ గుగ్గిల కళ్యాణ్, పాలకవర్గం పాల్గొన్నారు.



## గిరిజన నేతల సందడి

**హనుమకొండ, పాలకుర్తి వాణి : జిల్లాలోని గుండ్ల సింగారం విలేజ్ లో ఆంగోత్ శారద రవి గృహప్రవేశం సందర్భంగా గిరిజన నేతలు సందడి చేశారు. కార్పొరేటర్ రవి నాయక్, లావుడియా పల్లవి రాజు నాయక్, బిక్షపతి, బోడ బాలమణి రాజేందర్, ఆంగోత్ అరుణ దేవేందర్, సాలి భీమా, పులి రాజు, భూక్య సునీత మోహన్ నాయక్, నవ్య మోహన్, మంజుల జీవన్, కళ్యాణ్, వెంకటేష్, గీత కిరణ్, ఝాన్సీ, సరిత, సంగీత, ఆంగోత్ వీరన్న, ఆంగోత్ కవిత మహబూబ్, మౌనిక వెంకట్రావు, వీరమ్మ ఏరియా, బంధుమిత్రులు అందరూ నూతన గృహప్రవేశానికి వచ్చి శుభాకాంక్షలు తెలిపారు.**



## 99 రోజుల ఆరోగ్య మిషన్

జనగామ, పాలకుర్తి వాణి : ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా మార్చి 6 నుండి జూన్ 12, 2026 వరకు జరుగు కార్యక్రమం పై జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారులతో జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా గురువారం సమీక్ష నిర్వహించారు. దశలవారీగా చేయవలిసిన కార్యక్రమాలపై కలెక్టర్ తగు సూచనలు చేశారు. SHG మహిళల ఆరోగ్య ప్రొఫైలింగ్ చేసి డిజిటల్ డేటా నమోదు చేయాలని.. అనీమియా, NCDలు, క్యాన్సర్, TB వంటి ప్రధాన వ్యాధుల స్క్రీనింగ్ నిర్వహించాలని కలెక్టర్ తెలిపారు. ANMలు, ASHAలు, స్టాఫ్ నర్సులతో కలిసి అవుట్ రీచ్ కార్యకలాపాలు నిర్వహించాలని.. పోషణ, పారిశుధ్యం, వ్యాధి నివారణపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. DMHO మల్లికార్జున రావు, GGH సూపరింటెండెంట్, ప్రోగ్రామింగ్ అధికారులు పాల్గొన్నారు.





## సామాజిక సేవలో లయన్స్ క్లబ్ ఆఫ్ పాలకుర్తి

**జనగామ, పాలకుర్తి వాణి:** జనగామలో నిర్వహించిన సోమేశ్వర రీజియన్VIII రీజియన్ కాన్ఫరెన్స్ లో లయన్స్ క్లబ్ ఆఫ్ పాలకుర్తి సేవలకు విశిష్టమైన సామాజిక సేవలను గుర్తిస్తూ క్లబ్ ను ఘనంగా అవార్డులతో సత్కరించారు. సమాజ సేవలో ఎల్లప్పుడూ ముందుండి పేద ప్రజలకు సహాయం చేయడం, విద్యార్థులకు ఉచిత పుస్తకాలు మరియు బ్యాగులు పంపిణీ చేయడం, అవసరార్థులకు గొడుగులు పంపిణీ చేయడం వంటి అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ సమాజంలో మంచి గుర్తింపు పొందింది. ఈ సేవలను ప్రశంసిస్తూ సోమేశ్వర రీజియన్ నాయకులు క్లబ్ కు బెస్ట్ క్లబ్ అవార్డు అందజేశారు. క్లబ్ సభ్యులందరికీ లయన్స్ క్లబ్ ఆఫ్ పాలకుర్తి అధ్యక్షులు Ln. చారగొండ్ల ప్రసాద్ కృతజ్ఞతలు తెలియజేశారు.

## పెరిగిన ఎండలు.. ఆరెంజ్ అలర్ట్ జారీ

**హైదరాబాద్, పాలకుర్తి వాణి:** తెలంగాణలో మార్చి రెండో వారంలోనే ఉష్ణోగ్రతలు 40 డిగ్రీలు దాటుతున్నాయి. వాతావరణశాఖ 6 జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది. నల్గొండ, ఖమ్మం, కొత్తగూడెం, సూర్యాపేట, ములుగు, భూపాలపల్లి జిల్లాల్లో 40 డిగ్రీలకు పైగా ఉష్ణోగ్రతలు నమోదవుతాయని తెలిపింది. మిగిలిన 27 జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ చేయబడింది. ఎండల తీవ్రత నుంచి ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలని సూచనలు జారీ అయ్యాయి.

Printed and Published by **DHEERAVATH SREENU NAIK** on behalf of DHEERAVATH SREENU NAIK, Printed at SHASHI PRINTING PRESS Flat No.58675/9/6, Ashok Nagar, Kamareddy, Tela gana, 503111., Published at 4-109/3, Palakurthy, Jangaon District. Telangana , 506252, editor DHEERAVATH SREENU NAIK. Ph : **9866366702**, RNI: TGTEL/25/A2341